స్వరూపములను వ్యాపారార్థము ధరించునట్టి జగన్నాటక సూత్రధారివి నీవేయని చెప్పఁబడిన గొప్ప మాట పెద్దల మెప్పులను దప్పక పొందుటకుఁ దగియున్నది.

49 :- వేదాదులే నిను - వర్ణింపలేక "నేతినేతి" యని యూరకున్నవని చెప్పినప్పుడు మూర్ఖుఁడను, నజ్ఞుఁడును నగు నేను నీ యైశ్వర్య స్వరూపము నిదమిత్థమని వచించుటకు నెట్లు సమర్థుఁడనుగాఁగలనో యని జ్ఞానవాంఛాభిరతుఁడై భగవంతు నర్చించు తెరువు నెఱుకపఱచుట సరసముగ నున్నది.

50 :- విరివిగ నచ్చ తెనుంగు నుడికారంపు టెంపు సొంపులు గుమ్మరింప 'మేటి వేలుపుల మిన్న' యగు తన వేల్పును గూర్చి బమ్మ కొమరుఁడుగను, అచ్చి యిల్లాలుగను, వలుకుల కలికి కోడలుగను నీవుఁ జేకూరుట వలన నిన్ను మన్నన జేసి పెన్నాడు బత్తులకు వరుసగ మనికియు, సిరులును, చదువును జేకూఱునుగదా! కాని నీవలన నేమియు జరుగనేరదని వ్యాజస్తుతి ధ్వనించుచున్నది. ఇదిఅర్థాలంకార శోభితము.

58 :- రెండవ యవతారమగు కూర్మ దేవుఁడాలయస్థితుఁడై యర్చాదులందఁగలిగి పూజింపఁబడుటకు హేతువులు సూచింపఁబడినవి. అవి యేనన పుణ్యవంతుఁడగు శ్వేత రాజునకు నిజస్వరూప సందర్శనమునొసంగి నీయాజ్ఞను దలఁదార్చి యాలయ నిర్మాణ కర్తృత్వమును బూని నిన్ను శాస్త్రోక్త విధి ప్రకారము పూజించెనని తెలుపుటయే కాక యటుపిమ్మట నశ్వారాయుఁడును రాజవరేణ్యుఁడా దేవునకు భోగరాగాది సమస్త వైభవోపేత కైంకర్యములు నిర్విఘ్నముగ శాశ్వతముగా జరుగుటకై నలఁకూనంత మాన్యమును



గూటి దానము చేసినట్లు శ్రీకూర్మక్షేత్ర మాహాత్మ్యమున వివరింపఁబడిన గాథా విషయము లవశ్యంబున హృద్యతర ఫణితి మాదింపఁబడుటచేఁ బాఠకులకు క్షేత్ర నిర్మాణాది విషయ పరిజ్ఞానము కలిగించునుగదా! శ్రీకూర్మక్షేత్రమున శిలా శాసనమున నశ్వారాయ వృత్తాంతము వ్రాయఁబడినది. ఇట్టి విషయములు సర్వులకు పరిగ్రాహ్యములు. ఇది మిక్కిలి సమంజసమై యున్నది.

60 :- మకారాద్యక్షర సమాసములతో గుచ్ఛితము లో నేడు వర్ణముల వఱకు మాత్రము మూఁడు చరణములలో చెప్పఁబడినవి. ఇది చిత్ర కవిత్వమునకుఁ జెందియున్నది.

61 - 70 - 61వ పద్యము మొదలు 70 వరకు నున్న పద్యములలో 'మత్స్యః కూర్మ వరాహశ్చ నారసింహశ్చ వామనః' అను దశావతారములు రసోచితముగ వర్ణింపఁబడినవి. పాఠకులీ పద్యములు నిత్యమును దైవ ప్రార్థనా రూపమునఁ బఠించుకొనుటకు యోగ్యమై యున్నవి.

71 :- నేను, నాది యనునవి లేవని తెలెంగి 'బ్రహ్మ సత్యం జగన్మిథ్యా' అను వేదసూక్తి ననుసరించి సర్వమునందు సర్వాంతర్గతుండవయి సర్వ వస్తు స్వరూపములలో నీవే దీపిల్లుచుండుటచే నన్ను గూడ నీ యందయ్యే సర్వమై యున్నప్పుడు నాది యనునది వేఱు లేదు. గాన నీకుఁ భక్తితోఁ గానుక సమర్పించుటకు నెట్టి యవకాశము లేకున్నది "శ్రీకస్వరూపుడవై కృపాసార ధారాస్వదనంత ప్రతిభావిశ్రాశిత కవీశుఁడవై యున్న నిన్ను నిరంతర మెడందను ధ్యానింతు" నను విషయ మెంతయును పవిత్రదాశ్యానుసారియై యున్నది. ఇందు కవికుమారుని యాత్మజ్ఞాన విషయిక గ్రంథ పరిశోధనాధిక్యము తేటతెల్లయగుచున్నది.

శా॥ ఆదిన్ బోతన గోపనాది కవిహం
సానీకముల్ భక్తి యా
పాదిల్లన్ గమనీయ కావ్యములుగాఁ
ద్వల్లీలలన్ గూర్తు ర
మ్యోద్యత్స్వాంతులఁ గొల్తు సమ్మది సత
త్పద్మన్ భారతీ సిద్ధికై
వేదారణ్య చరన్మదేభ ! కరుణా
బ్ధీ ! కూర్మదేవ ప్రభూ ! 3

శా॥ స్వామ్యాన్యుండగు నట్టి యాతఁడు నృపా
స్థానమ్మునన్ బల్కఁగా
నేమమ్ముల్ దెల్లియుండటన్న నకటా !
నేమూఢ చిత్తుండ నో
స్వామీ ! యీవు జగత్త్రయాధిపుఁడవున్
భాషింపఁగా నేర్తునే
ఫీమెప్పుల్ దగఁ బొందురీతి యలరన్
శ్రీ కూర్మదేవ ప్రభూ ! 4

శా॥ ఏ వేదోక్తిఁ బఠింప లేదొగిఁ గటా !
యే నేర్వ శాస్త్రమ్ములన్,
సేవింపన్ బుధరాజి నోజ, వెడలన్
క్షేత్రంబులన్ గొల్వఁగా
దేవా ! త్వత్కృప నెటు పొందఁగలనో
తెల్పంగ లేనిస్సి ! నన్
గావన్ భారము నీదె చుమ్మి, శ్రితసం
గా ! కూర్మదేవ ప్రభూ ! 5



మ॥ ధర, బాల్యమ్మునఁ గ్రీడలన్ ధూర్తలం, గాఁ
[illegible]త్తాలోయుఁడై చొక్కు వే
మరు మత్త్యం బెల్ల జవ్వనమ్మున, జరా
మగ్నుండుగా నుండి వే
సరు నత్యాశను చింతలన్ మునుఁగుచున్
సర్వేశ ! యుల్లాట నీ
కరుణన్ గాక తరించు టెట్లుటె ? శుభాం
గా ! కూర్మదేవ ప్రభూ ! 6

మ॥ తగనిన్ జెప్పఁగఁ జాల వాగమములున్
దక్షంబు, శేషుండు దాఁ
బొగడ న్నేరఁడు నిన్ను లెస్సఁగ స్వయం
భూ! పద్మజుండేనియు
న్నగజా వల్లభుఁడైనఁ గాని నెఱయన్
వర్ణింప లేరన్న నే
పగిదిన్ స్తోత్రము చేయువాఁడ నిను ! దే
వా ! కూర్మదేవ ప్రభూ ! 7

మ॥ సిరి పత్కంజము లొత్తుచున్ వలపుమై
సేవించుచుండంగ నిన్
బొరిదిన్ దుంబుర నారదాదిమునులున్
స్తోత్రించ సంగీతవై
ఖరి భక్త్యున్నతి నిచ్చలున్ రసవాహం
గన్, విస్ఫురాగిల్లు తం
దర [illegible]
[illegible] కూర్మదేవ ప్రభూ! 8

శా॥ గోటన్ బద్మభవాండ భాండములనేఁ
గొంగోత్త బంతుల్ బలెన్
మీటన్ జాలెదు నీకుఁ గవ్వపుముఖలన్
మేనూన నేపాటి ? నీ
కోటన్ గూర్చెదు నంతెకాక, కరి మో
యన్ జాలుచున్ దాలనేఁ
గీటంబున్ భరియింపలేవా ? నిజ శ
క్తిన్ గూర్మదేవప్రభూ ! 33

మ॥ వర గోపాల, యశోద ఱోటికి నిన్నున్
బంధింపఁగాఁ జాలునే ?
యురు వాత్సల్యము తోడఁగా, కటు నమే
యున్నిన్ను సర్వాంతరున్
హరిఁగట్టిన్ దల మాను ద్రాటి ! భళిరా !
యాసాధ్వి పుణ్యంబు తాఁ
జిరవర్ణ్యంబు గదా జనార్దన ! పరా !
శ్రీ కూర్మదేవప్రభూ ! 34

శా॥ నీ దాస్యంబు నొసంగితో గుహుని
హృన్నీరేజమున్ దన్పఁగా,
కాదే నుర్వి భవాబ్ధి పోతముగఁ బ
త్కంజంబు గానెలంగ నీ
కాదివ్యాపగ ఘాటనంత ? కరుణా
వ్యాపార పారీణత
నీ దాసాళికిఁ గూర్తు వీప్సితములన్
శ్రీ కూర్మదేవ ప్రభూ ! 35

౭౫



మ॥ హితుఁడీతం, డహితుం డితం డనుచు నే
నెంతేని మూఢుండ నై
సతతంబున్ గదు ద్వంద్వబుద్ధిఁ దలఁతున్,
సర్వంబుఁ ద్వన్మూర్తి యం
చతి విశ్వాసము నెప్డు కాంచెదనో ! బ్ర
హ్మానందమున్ జొంద సం
స్తుతమై భాసిలు త్వత్ కృపాకలనఁ జి
ష్ణూ ! కూర్మదేవప్రభూ ! 36

మ॥ కపినాథు, ధ్రువు, నంబరీష, నృపు, భ
క్త శ్రేష్ఠుఁ బ్రహ్లాదునిన్,
హరిముఖ్యున్ హనుమన్ విభీషణు, వరున్
దన్పంగ హృద్వీథి నే
కరుణన్ బూనితివో గదయ్య మఱి, తత్
కారుణ్యమున్ బూని త్వ
చ్చరణాంభోరుహ భక్తి నాకు నిడు మీ
శా ! కూర్మదేవ ప్రభూ ! 37

మ॥ గిరిభిన్ముఖ్య సుపర్వ మౌళి మణి రు
ఙ్మి రాజి తాంఘ్రి ద్వయున్
గిరిజా నాథ విరించి సంస్తుత లసత్ కీర్త్యు
జ్జ్వలున్ బద్మజా
తరళాక్షీ నిల యానుకూల విపులో ద్యన్నీల
వక్షస్స్థలున్
దరిడాయ న్నుతియింప నౌనె ? నిను వ
ప్తా ! కూర్మదేవ ప్రభూ ! 38

శా॥ ఆనాఁ డీ భువిఁ బట్టి చాపఁ బలె స్వ
ర్ణాక్షుండు పీడింపఁగా
దానన్ గిన్కను జెంది యావు ఖలునా
దైత్యాధమున్ గూల్పవే
నానా ప్రాణులు హర్షమున్ మిగులఁ బొం
దన్ ఘోర కోలాకృతి
న్నే నీ శక్తి నుతింపఁ జాల జడుఁడన్
శ్రీ కూర్మదేవప్రభూ ! 63

శా॥ నీ రేజోద్భవుఁ బ్రీతుఁ జేయఁగ వరా
నీకమ్ము ప్రాప్తింపఁగాఁ
గ్రూరుండై బుధులన్ గలంచుచుఁ గుమా
రున్ భక్తు బ్రహ్లాదునిన్
గారింపన్ జను నా హిరణ్యకశిపున్
గర్వాంధుఁ దున్మాడవే
స్ఫార ప్రౌఢి నృసింహ రూపమున శ్రీ
శా ! కూర్మదేవప్రభూ ! 64

శా॥ ఉల్లంబందు నహంకరించి బలి దా
నోడించి దిక్పాలకన్
ముల్లోకంబులఁ గెల్వ, వామనుఁడవై
భూదానమున్ గోరి యా
యొల్లన్ ముజ్జగముల్ పదత్రయముచే
నేపారి చేకొన్న నీ
సల్లీలాకృతి, నాత్మ నెంతు, హాతదో
షా ! కూర్మ దేవప్రభూ ! 65



శా॥ గర్వాంధమ్మున నేవుఁ జూపు ఖలులా
క్ష్మాజానులన్ ద్రుంచితో !
దోర్వీర్యమ్మున జామదగ్న్యగ సుర
స్తోమమ్ము నందింపఁగా
నుర్విన్ సజ్జనకోటి మెచ్చఁ, శ్రితబం
ధూ ! నిన్నుఁ గైవల్యదున్
సర్వేశున్ శుభదాయకుం గొలుతునో
జన్ గూర్మదేవప్రభూ ! 66

మ॥ ఘనుఁడౌ పంక్తిరథ ప్రభూత్తమునకున్
గౌసల్యకున్ గల్గి పా
వన రామాఖ్యను దేజరిల్లి రమయా
వైదేహిఁ బెండ్లాడి, సె
క్కాను లీలన్ సుజనావనంబుఁ జలుపన్
గ్రూరాత్ములౌ రావణా
ది సరాద ప్రికరమ్ము గూల్చితిని వృ
ద్ధిన్ గూర్మదేవప్రభూ ! 67

శా॥ నిత్యానిత్య వివేక హీనత బుధా
నీకమ్ము బీడించు నా
దైత్య వ్రాతవరులైన కంసముఖ వి
తఖ్యాతులన్ గూల్చి సౌ
హిత్యమ్మున్ ధరఁ గూర్పవే శ్రితులకున్
గృష్ణుండవై సీరివై
శుభ్యుద్వేల లసత్ స్వరూపుడవు జి
ష్ణూ ! కూర్మదేవప్రభూ ! 68

మ॥ భవ భూమీజ కుఠార! సజ్జన శిఖీ
వ్రాతాంబుదా! మౌని హృ
ద్భవన న్యస్త వినూత్న భవ్యమణిదీ
పా! సాంద్రపాపాటవీ
దవవహ్నీ! యవివేక మేఘపవనా!
దైత్యేభ పంచాననా!
స్తవమున్ జేయుటకౌన నిన్ను? శ్రుతివే
ద్యా! కూర్మదేవ ప్రభూ 93

మ॥ నడుఁ డీ జన్మమునందె నిన్ను, హరి, శ్రీ
సాధు న్నుతింపన్ వలె,
స్నరనీతోఁ బలుకంగఁ బూనఁగవలె,
న్నీకై మహాపూజల
స్నరపన్ గావలె, లీల, నీ వలన నెర
తేహాయిఁ బొందంగ నీ
కెరఁగన్ గావలె నెల్లప్రొద్దులను, దం
డ్రి! కూర్మదేవ ప్రభూ 94

శా॥ ఆసల్ వీచులు, కల్మిలేములు సుడుల్,
ప్రాప్తించుచునే జాలు
పా సౌఖ్యమ్ములు దుఃఖముల్ మకరముల్,
వ్యర్థంబె యానీన ని
స్సీ! సంసార పయోధి, భక్తితరిణిన్
హేలా కృపామూర్తివై
యాసాదింపఁగ జేయఁవే, శ్రితశర
ణ్యా! కూర్మదేవ ప్రభూ 95



మ॥ అమలాకాంతు, ననంతుఁ, గాంత ధవళ
ప్రాంచద్యశ స్స్రగ్జితా
బ్జ మర్త్యావర ధంతుఁ, గాంతి జిత భా
స్వంతున్, మహోదంతు, స
త్సు మనోద్యాన వసంతు, భూరి కరుణా
సుస్వాంతు, శ్రీమంతు, నిన్
బ్రిమదంబొప్పఁగ నెంతు, మారహర మి
త్రా! కూర్మదేవ ప్రభూ 96

మ॥ అమరాధ్యక్ష విరించి శంభునుత పా
దాంభోజ! ప్రహ్లాద ము
ఖ్య మహాభక్త సురావనీజ! యతిరా
జ్యఁభోధి సంపూర్ణ రా
జ! మహీ స్వర్గ రసాతలాది భువన
సృగ్రాజ! గోపీ మనో
జ! మహైశ్వర్య కళారమా జిత బిడౌ
జా! కూర్మదేవ ప్రభూ 97

శా॥ శ్రీలోలున్, గరుణాలవాలు ప్రజనా
రీపాలు, నక్తంచ రా
భీలున్, గీర్తిత చారుశీలు, మృగ నా
భీచిత్రఫాలున్, దిశా
పాల స్తుత్య సమస్త భారవహ శుం
భచ్ఛక్తిజాలు న్నినున్
హేలన్ గొల్చెదఁ గ్రాలు భక్తి నతమున్
శ్రీ కూర్మదేవ ప్రభూ 98

శా॥ దక్షున్, సర్వసుపర్వ రక్షకు, లస
ద్దాక్షిణ్యగణ్యున్, సరో
జాక్షున్, క్రూర నిశాట ఝాట మదవే
దండోగ్ర హార్యక్షుం, ఘా
లాక్ష ప్రస్తుత చారు కీర్తి, వరదున్, మావా
సవక్షున్, సుధీ
పక్షున్, నిన్నును, భజింతు మోక్షదుని, శే
వన్ గూర్మదేవ ప్రభూ 99

శా॥ ఓ దైత్యాంతక! యో కృపాజలనిధీ!
యో భక్తకల్పద్రుమా!
యో దీనావన! యోఫణీంద్రశయనా!
యోశౌరి! యోనీరజా
క్షా! దైన్యమ్మున నన్ను డించిన దుర
జ్ఞానమ్ము మహాలమ్ము ఛిం
ఛేదం జేయుము వేడుచుంటి సితకీ
ర్తీ! కూర్మదేవ ప్రభూ 100

శా॥ మన్నీటన్ మునుగంగ వేద గిరులన్
మోయంగ నేఁ గోరఁ నో
యన్నా! భూమి భరింపఁజేప్పఁ మణి యే
హ్యాంబైన రూపంబుఁ దా
ల్పన్నిన్నున్ బనుపంగఁబో, నరుల వే
డన్ గోర, లక్ష్మీధవా!
నన్నున్ బ్రేముడిఁ జూడు మంటిఁ గద కృ
ష్ణా! కూర్మదేవ ప్రభూ 1



శా॥ నిన్నున్ బంపను మాధులా నధిపులన్
నిర్జింప, నేఁగోర నీ
యన్నన్ దమ్ముఁడు తోడుకాఁగ వనసీ
మావాసమున్ జేయఁగా,
వెన్నారి దాఁగిరి తెమ్మనన్, జడతమై
భిక్షార్థిగాఁ, గల్కిగాఁ
బన్నింప న్నిను, జాలు నన్నుఁ గృపఁబ్రో
పన్, గూర్మదేవ ప్రభూ 1(2

శా॥ నాకాధీశమునీంద్ర వందిత పదా!
నాగావలీ వంశధా
రా కూలంకష వల్ల భాంతరిత కూ
ర్మక్షేత్ర ప్రాంత స్థితి
న్నీకున్ దగ్గఱవాఁడఁ జూడు కరుణన్
శ్రీకాకుళంబే జని
ష్మాకం బాటను నాకు, నీరజ దళా
క్షా! కూర్మదేవ ప్రభూ! 103

మ॥ వర కారుణ్యనిధీ! నిధీశశశి సం
పద్భవ్య! భవ్యశ్రితా
మరకార్యాచరణా! రణారిజన స
మ్యగ్భంగ! భంగప్రజే
తర సౌభాగ్యధ్య పదా! పదాక్రాంతిపునా
థక్రాంతి! క్రాంత వ్యథా
దురిత స్ఫారకథా! కథాకలితబం
ధూ! కూర్మదేవ ప్రభూ 104

మ॥ అవి తాహ్వస్వర హూన! నూనచయకాం
డాకార! కారప్రదే
శ విచిత్రోద్భవ వృత్త! వృత్తవరశ
శ్వ ద్దేహ! దేహ వ్యపో
హ విధా నాంచితకీర్తి! కీర్తిత కృపా
వ్యాపార! పారంగ తా
హావ వైదగ్ధ్య విశేష! శేష ఫణి త
ల్పా కూర్మదేవ ప్రభూ 105

మ॥ ఈ నా కావ్య తనూజ హ్మ్యాలెపక్షిల
నీందఱి ప్రజస్తుత్యమై
పూనన్ జాలదు కీర్తి, బేల యనుచున్
బోనాడ కీకన్య నిం
తే నెమ్మిన్ గృవ నేల నీకుఁజను, భ
క్తిన్నిన్నులో నెంచుటన్
దీనన్ జేలెద మోదవార్ధిఁ బెలుచన్
శ్రీ కూర్మదేవ ప్రభూ 106

మ॥ వనమాలీ! యమలాపు రాన్వయుఁడనౌ
త్వద్దాస దాసుండ, మా
నిని మాణిక్యము పాళికిన్, వరదరా
ణ్ణిస్థాత్ముకున్ బుత్త్రిరుం
డ, నిఁకన్ భాస్కరరాయ నామకుఁడ, గీ
ర్లాలిత్య విద్భృత్యుఁడన్
వినతుల్ గైకొనుమయ్య! నిర్మల కృపా
బ్ధీ! కూర్మదేవ ప్రభూ 107



మ॥ ఆదినాకిమ్మదియున్ భుజింతు నిదు మ
మ్మా! యంచు రోదించు నె
య్యది కన్పట్టిన! బుత్త్రకుండు కడుఁ బా
ల్యంబునందు, నైనన్ గృపా
స్పదచేతంబునఁ దల్లియిచ్చు నెపుడున్
బథ్యంబె; తద్రీతి నా
కెది కల్యాణదమో యెఱుంగు దొగినీ,
వే, కూర్మదేవ ప్రభూ 108

—: ఫలశ్రుతి :—

మ॥ శ్రుతి పేయంబును, బుణ్యదంబు, నలఘు
శ్లోక ప్రదంబౌట నీ
శతక శ్రేష్ఠము భక్తితోడఁ జదువన్,
సంపూర్ణ మాలింపఁగన్
సతమున్ మానవ బృంద మొందును మహా
సౌఖ్యంబులం ద్వత్కృపా
యత శీతేక్షణ సాధనంబున మహా
త్మా! కూర్మదేవ ప్రభూ 109

ఓమ్ తత్ సత్

సంపూర్ణము

శ్రీ గాయత్రీ ప్రెస్ — శ్రీకాకుళం.